31. (83)

"ఆయన ధనవంతుడై యుండినను, మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను" 2కొరింథీ 8:9

పల్లవి: క్రీస్తు యేసు దయాళు ప్రభు – నీవే సృష్టికర్తవు
నీవే మా రక్షకుడవని హల్లెలూయ పాడెదం

1. పాపజగాన – జన్మించితివి – పేదగృహాన – పెరిగితివి సంకట కష్టములనుభవించి
మమ్ము రక్షించితివి ప్రియ యేసు మమ్ము రక్షించితివి – మమ్ము ॥క్రీస్తు॥

2. జీవితనావ – తుఫాను చేత – తల్లడిల్లగ – ఒక్కమాటతో ఆజ్ఞాపించి తుఫానునాపి –
దరికి జేర్చితివి ప్రియ యేసు దరికి జేర్చితివి – దరికి ॥క్రీస్తు॥

3. ఎన్నో విధాల పోనట్టి నాదు – పాపరోగము – నీ వస్త్రమును ముట్టినంతనే –
అద్భుతముగ – నివారణాయెను ప్రియ యేసు నివారణాయెను – నివార ॥క్రీస్తు॥